## క్లుప్తంగా

### శాకంబరి మాతకు విశేష పూజలు

ఫిరంగిపురం: మండలంలోని సుదురుపాడులో విశాలాక్షి, అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని విశాలాక్ష్మి మాతకు శాకంబరి దేవిగా అలంకరించి విశేష పూజలు చేశారు. ఉదయాన్నే అర్చకులు రావూరి పూర్ణ చంద్రశాస్త్రి గణపతిపూజ, విశ్వేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహించి అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు ఊరేగింపుగా బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమాలను ఈఓ గాదె రామిరెడ్డి, దేవస్థాన కమిటీ పి.వెంకటరెడ్డి పర్యవేక్షించారు.

### ఇస్త్రీ బండ్లు అందజేత

మంగళగిరి: రజకులకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ఆర్థిక సాయంతో శనివారం ఇస్త్రీ బండ్లు అందజేశారు. నగరంలోని ఇందిరానగర్‌కు చెందిన రాచకొండ వెంకటేశ్వరరావు, నవులూరుకు చెందిన ఈశ్వరరావు, బేతపూడికి చెందిన కొల్లిమర్ల శివనాగేశ్వరరావులకు పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయం అందించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు సంకె సునీత, మల్లవరపు సుధారాణి, రాజేష్ పాల్గొన్నారు.

### పేద విద్యార్థులకు ఆర్థికసాయం



ఫిరంగిపురం: స్థానిక నిర్మల్‌హృదయ్ సేవాసంస్థలో ఇద్దరు నర్సింగ్ విద్యార్థులకు మండలంలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ ఇ.సాయిప్రీతి ఆర్థిక సాయం అందించింది. తల్లిదండ్రులు ఇ.రాజశేఖరరెడ్డి, నీరజ ద్వారా శనివారం జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ చేతుల మీదుగా రూ.30వేల నగదు అందజేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ జి.చంద్రం, మేడాబాబు, నాయకులు పి.జేమ్స్ ఇన్నయ్య, కె.చిన్నప్పరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, పి.చిన్న, చేవూరి రామమోహన్‌రెడ్డి, పి.రఘు, ఎం, సుధాకరరెడ్డి, టి.కృష్ణ పాల్గొన్నారు.

### శని త్రయోదశి ప్రత్యేక పూజలు



మంగళగిరి: నగరంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నవగ్రహ మండపంలోని శనేశ్వరస్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు శనేశ్వరస్వామికి తైలాభిషేకం, అర్చనలు నిర్వహించి బ్రాహ్మణులకు నువ్వులను దానం చేశారు. దీంతో నవగ్రహ మండపం భక్తులతో కిక్కిరిసిపోయింది. దేవస్థానంలో మల్లేశ్వరునికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. దేవస్థాన ఈఓ ఎ.రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

### ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



తాడేపల్లిరూరల్: ఆశ వర్కర్ల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతు శనివారం దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఇందిరారాణికి సీఐటీయూ నాయకులు వినతి పత్రం అందజేశారు. సంఘ నాయకుడు జెట్టి బాలరాజు మాట్లాడుతూ పది లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. వెయ్యి మంది జనాభా పరిధిలో పనిచేయాల్సి ఉండగా వారిని 3 వేల మంది పరిధిలో పనిచేయాలని ఆదేశాలు ఇవ్వడం సరికాదని అన్నారు. నాణ్యమైన ఫోనులు లేకపోవడం వలన ఆశ వర్కర్లు ఆన్‌లైన్‌లో వర్కర్స్ చేయడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 4జీ సిమ్‌తో పాటు నాణ్యమైన సెల్ ఫోన్ ఇవ్వాలని కోరారు. ఈనెల 18వ తేదీన చలో గుంటూరు కార్యక్రమానికి ఆశ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో టి.సునీత, విమల, మాలతి, వెంకటేశ్వరమ్మ, కుసుమ కుమారి పాల్గొన్నారు.

### ముగిసిన ఆడికృత్తిక మహోత్సవం

తెనాలిటౌన్: తెనాలి రూరల్‌లోని పెదరావూరు శ్రీ అభయహస్త సుబ్రమణ్యస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడి కృత్తిక మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి పల్లకీ సేవ నిర్వహించారు. పుర వీధుల్లో ఊరేగింపు ఉత్సవం జరిగింది. మహా విద్యాపీఠం నిర్వాహకులు సుబ్రమణ్యశర్మ పర్యవేక్షించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్సీ హనుమంతరావు**



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, అడిషనల్ కమిషనర్ హేమమాలిని

మంగళగిరి: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. శనివారం నగరంలోని మార్కండేయ కల్యాణ మండపంలో వీవర్స్ కాలనీ, బాప్టిస్ట్‌పేట పరిధితో పాటు చినకాకానిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలసి హాజరైన ఎమ్మెల్సీ హనుమంతరావు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ కలకోటి స్వరూపారాణి, అడిషనల్ కమిషనర్ హేమమాలిని, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి రావు, తహసీల్దార్ జీవీ రామ్ ప్రసాద్, డీఈ కృష్ణారెడ్డి, ఈఓపీఆర్డీ శ్రీనివాస నాయక్, సెక్రటరీ రమేష్ పాల్గొన్నారు.

**అర్హులకు సంక్షేమ ఫలాలు**

ఫిరంగిపురం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండల కేంద్రంలోని ఫిరంగిపుర-1 సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి మేడాబాబు. పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ జి.చంద్రం, చిట్టా అంజిరెడ్డి, పార్టీ నాయకులు పి.జేమ్స్ ఇన్నయ్య, కె.చిన్నప్పరెడ్డి, వై.రమాదేవి, బి.శ్రీనివాసరెడ్డి, పి.రఘు, పి.చిన్న, రామమోహన్‌రెడ్డి, టి.కృష్ణ, ఎంపీడీఓ డి.అనూరాధ, డెప్యూటీ తహసీల్దార్ రాజారమేష్ మోహన్, ఏపీఎం సుజాత, ఏఓ రమణకుమార్, సాయి, కార్యదర్శి కె.విష్ణువర్ధన్‌రావు పాల్గొన్నారు.

**జగనన్న సురక్షలో ప్రతి సమస్య పరిష్కారం**

తాడేపల్లిరూరల్: జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 11 రకాల ధ్రువీకరణ పత్రాలనే కాదు ఎటువంటి సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు అర్హత ఉంటే చాలని తాడేపల్లి తహసీల్దార్ మర్రిరెడ్డి నాగిరెడ్డి అన్నారు. శనివారం ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి రూరల్ ప్రాతూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకు సేవలను అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, దానిలో భాగంగానే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి అన్ని శాఖల అధికారులు మన ఊరికి వచ్చి అర్హులైన వారికి అర్హతా పత్రాలను అందజేస్తున్నారని అన్నారు. అనంతరం ఎంటీఎంసీ కమిషనర్ శారదాదేవి మాట్లాడుతూ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకుని తమకు అవసరమైన దరఖాస్తులను ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా పొందుతున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకుని వారికి అవసరమైన జనన, మరణ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇన్‌కం సర్టిఫికెట్లు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. రెహమాన్, ఆర్‌ఓ మురళి, గృహసారథుల జేసీఎస్ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, ప్రాతూరు గుండిమెడ సెక్రటరీ సుబ్బారెడ్డి, గృహసారథులు కన్వీనర్లు జననం రత్నం, ప్రాతూరు మనోహర్, నామతోటి కోటేశ్వరరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రెడ్డిబత్తుల సత్యనారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రూరల్ కన్వీనర్ సంకురు మరియబాబు, రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి, జంగం రత్నం, సంకురు చినబాబు, కుచర్ల రమేష్, నల్లపు సుదర్శన్, ఎల్. కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ప్రాతూరులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్ మర్రిరెడ్డి నాగిరెడ్డి తదితరులు

**తాడేపల్లిలో....**

తాడేపల్లి పట్టణ పరిధిలోని 12, 13వ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 12వ సచివాలయంలో ఎంటీఎంసీ సెక్రటరి శ్రీనివాసరావు పాల్గొనగా, 13వ సచివాలయంలో డెప్యూటీ కమిషనర్ రవిచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, తాడేపల్లి పట్టణ గృహసారథుల జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్‌రాజు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆర్‌ఐ వంశి, ప్రశాంతి, గృహసారథుల కన్వీనర్లు ఆళ్ల ఉమామహేశ్వరి, షేక్ హుస్సేన్, పి.సుబ్బారావు, తొట్టెంపూడి వికాస్, యస్‌కె రియాజ్, బొండా నరేష్, సయ్యద్ రసూల్, పూర్ణశంకర్ పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో అర్హులకు లబ్ధి



లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జగనన్న సురక్ష అర్హులకు మేలు అని వైఎస్సార్‌సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. శనివారం తుళ్ళూరు మండలం పెదపరిమి, మందడం, తాడికొండ-1, 2 సచివాలయాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అవినీతి రహిత, పారదర్శక పాలన ప్రతి పేదవాడికి అందించేందుకే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పాటు పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో తాడికొండ సర్పంచి తోకల సరోజినీ, ఉప సర్పంచి ఉయ్యూరు వెంకటరెడ్డి, తోకల నరసింహారావు, తుళ్లూరు మండల నాయకులు కొప్పుల శేషగిరిరావు, ఆలూరి శ్రీనివాసరావు, జేసీఎస్ మండల కన్వీనర్లు తాళ్ళ శ్రీనివాసరెడ్డి, బండి ప్రసాద్, దానం వినోద్, సుధీర్, నంబూరు రఘునాధరావు, అక్కల లక్ష్మీనారాయణ రెడ్డి, పుట్టి సుబ్బారావు, బెజ్జం రాంబాబు, ఆరేపల్లి జోజి, దాములూరి పోతురాజు పాల్గొన్నారు.

## ఎంపీ నందిగంను కలసిన రాష్ట్ర బుడగ, జంగాల నాయకులు



ఎంపీ నందిగం సురేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న బుడగ జంగాల నాయకులు

ఉద్దండరాయునిపాలెం(తాడికొండ): బుడగ జంగాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని శనివారం పలువురు నాయకులు బాపట్ల ఎంపీ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు నందిగం సురేష్‌ను కలిశారు. రాష్ట్ర బుడగ, జంగాల సంఘం అధ్యక్షుడు యలవర్తి మధుతో పాటు పలువురు నాయకులు ఎంపీని కలసి తమ సమస్యల వినతిపత్రం అందజేశారు. తమకు కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయకపోవడం వలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందడం లేదని, కారణంగా తమ సామాజికవర్గం అభివృద్ధి చెందడం లేదని విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ నందిగం సురేష్ విషయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## వలంటీర్ల సేవలు అభినందనీయం



వలంటీర్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: ఇంటింటికీ సేవ చేస్తున్న వలంటీర్లు దైవ సమానులని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. పవన్ వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం తాడికొండలో వలంటీర్లను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సంస్కార హీనుడని పేర్కొన్నారు. అనధికారికంగా జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రంలో తన సామాజిక వర్గానికి నిలువునా దోచిపెట్టిన చంద్రబాబు నాయుడు పదవుల్లో ఉన్న ప్రజా ప్రతినిధులను పక్కన పెట్టేశాడని, కానీ నేడు దానికి భిన్నంగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంక్షేమం అందుతుంటే అంత అక్కసు ఎందుకని ప్రశ్నించారు. కార్యక్రమంలో తాడికొండ సర్పంచి తోకల సరోజినీ, ఉప సర్పంచి ఉయ్యూరు వెంకటరెడ్డి జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్ళ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## టీటీడీ ఆలయంలో ప్రత్యేక పూజలు



వెంకటపాలెం(తాడికొండ): తుళ్లూరు మండలం వెంకటపాలెం టీటీడీ ఆలయంలో శనివారం మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకొన్న అనంతరం ఆయన ఆలయంలో అన్నదానం పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు.

## స్పోర్ట్స్ మీట్‌లో 'కేంద్రీయ'విద్యార్థుల ప్రతిభ

తెనాలిఅర్బన్: కేంద్రియ విద్యాలయ సంఘటన్ ప్రతినిధులు కొద్ది రోజుల క్రితం నిర్వహించిన అథ్లెటిక్స్ స్పోర్ట్స్ మీట్‌లో తెనాలిలోని కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు జి.సాయినిఖిల్, జి.శాంతి సుజన, సయ్యద్ రఫియాలు బంగారు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ కె.శ్రీకాంత్ తెలిపారు. మరి కొందరు వివిధ విభాగాల్లో పలు పతకాలు సాధించినట్లు చెప్పారు. వీరికి పాఠశాల ఆవరణలో శనివారం పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయలు బి.రవికుమార్, కోచ్ అజయ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ





భవన నిర్మాణ కార్మికురాలికి గుర్తింపు కార్డును అందజేస్తున్న గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్ కళ

మంగళగిరి: గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ ఆధ్వర్యంలో శనివారం కార్పొరేషన్ పరిధి నిడమర్రులో నిర్వహించిన కార్యక్రమంలో అసంఘటిత రంగ భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్ కళ మాట్లాడుతూ తాపీ పని, సెంట్రింగ్, రాడ్ బెండింగ్, గ్లాస్ కటింగ్, పెయింటింగ్ ఎంతో ప్రమాదకరమైన పనులన్నారు.

ఆయా పనులు చేసే 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన కార్మికులు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అసంఘటిత రంగ భవన నిర్మాణ కార్మికుల నమోదు కార్యక్రమంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న కార్మికులకు ప్రమాదం జరిగితే రూ.2లక్షలు, పాక్షికంగా వైకల్యం కలిగితే లక్ష రూపాయల వరకు సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుపీరియర్ సిస్టర్ ఉదయ, కాన్వెంట్ ప్రతినిధులు ఎ పోతురాజు, కె కార్తీక్, డి నాగలక్ష్మి, మహిళా గ్రూపు సభ్యులు ఎం.ఎస్తేరు రాణి, ఎం.సంధ్య, ఎం.చంద్ర పాల్గొన్నారు.

## శివాలయం అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత

**ఆలయ చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు**

పెదకాకాని: శివాలయం అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆలయ చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు అన్నారు. పెదకాకాని శ్రీ భ్రమరాంబమల్లేశ్వరస్వామి దేవస్థానం నూతన పాలకమండలి తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కార్యనిర్వహణాధికారి యన్ శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివ శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం, దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం అర్చకస్వాములు, సిబ్బంది పరిచయ కార్యక్రమం జరిగింది. సిబ్బంది వారి విధులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివ శంకరరావు, ధర్మకర్త మండలి సభ్యులు గజ్జల సుబ్బాయమ్మ, తోట రవీంద్ర, కారంకి నాగేశ్వరమ్మ, గుమ్మల వెంకటరావు పాల్గొన్నారు.

## వేగవంతంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం



యర్రబాలెంలో సిమెంట్ రోడ్డు నిర్మాణంలో కార్మికులు

మంగళగిరి: కార్పోరేషన్ పరిధి యర్రబాలెంలో సుమారు రూ. 2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. చెరువు కట్ట వద్ద నుంచి బసవతారక నగర్ మీదుగా పొగాకు కంపెనీ వరకూ రూ.1.87 కోట్లతో చేపట్టిన సిమెంట్ డ్రైనేజి నిర్మాణ పనులలో భాగంగా తొలి విడతగా సీతారామయ్య ఫంక్షన్ హాల్ సమీపం వరకూ నిర్మిస్తున్నారు. పుచ్చలపల్లి సుందరయ్య మార్గంలో రూ.45 లక్షలతో చేపట్టిన రెండు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. ముస్లిం ఖబర్ స్థాన్‌లో సుమారు రూ.30 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) సూచనల మేరకు జరుగుతున్న నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు నగరపాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ గోపిరాజులు పర్యవేక్షిస్తూ కాంట్రాక్టర్లకు సూచనలు చేస్తున్నారు.

## నైపుణ్యాభివృద్ధికి అవగాహన ఒప్పందం

బాపట్ల అర్బన్: విద్యార్థులకు నైపుణ్య శిక్షణను అందించటానికి బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, కేఎల్ యూనివర్శిటీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. శనివారం బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో సమావేశం జరిగింది. కేఎల్ యూనివర్శిటీ అంకుర స్థాపన నిర్వహణ అధ్యక్షుడు డాక్టర్ అలోక్ గోవిల్ మాట్లాడారు.

# పెద్ద కోనేరు పూర్వవైభవానికి సహకారం

**ఏపీ ఇన్‌టాక్ కన్వీనర్ ఎస్‌వీఎస్ లక్ష్మీ నారాయణ**



పెద్ద కోనేరును పరిశీలిస్తున్న ఏపీ ఇన్‌టాక్ కన్వీనర్ ఎస్‌వీఎస్ లక్ష్మీనారాయణ

మంగళగిరి: ప్రాచీన సంపద అయిన శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానానికి సంబంధించిన కళ్యాణ పుష్కరిణి(పెద్ద కోనేరు) పునఃనిర్మాణానికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) తీసుకున్న చొరవ అభినందనీయమని ఏపీ ఇన్‌టాక్ (ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ కల్చరల్ హెరిటేజ్) భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ కన్వీనర్ ఎస్‌వీఎస్ లక్ష్మీనారాయణ కొనియాడారు. నగరంలోని పెద కోనేరును శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సదాశివరాయల హయాంలో ఆయన మేనల్లుడు రాజయ్య 464 ఏళ్ల క్రితం పెద కోనేరును నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుందన్నారు. కోనేరు అభివృద్ధికి ఇన్‌టాక్ తనవంతు సహకారం అందిస్తుందన్నారు. కోనేరు నిర్మాణానికి వాడిన టువంటి మెటీరియల్‌ను వాడి తక్కువ ఖర్చుతో దానికి పూర్వ వైభవం సంతరించేలా పని చేసే నిపుణులు ఇన్‌టాక్ ఢిల్లీ కార్యాలయంలో ఉన్నారన్నారు. గతంలో ఎన్నో చారిత్రక కట్టడాలు పునఃనిర్మించిన అనుభవం ఉన్న ఇన్‌టాక్ కోనేరు పునఃనిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని భావి తరాలకు అందించడం జరుగుతుందన్నారు. కార్యాక్రమంలో ఈఓ ఎ.రామకోటిరెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ పి.రామచంద్రరాజు, మంగళగిరి రెడ్ క్రాస్ చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి పాల్గొన్నారు.

## యోగాతో జీవితం ఆనందమయం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాస్టర్ సీవీవీ యోగా సెంటర్ ప్రతినిధి పోతరాజు

మంగళగిరి: యోగాతో జీవితం ఆనందమయంగా మారుతుందని విజయవాడకు చెందిన మాస్టర్ సీవీవీ యోగా సెంటర్ ప్రతినిధి పోతరాజు అన్నారు. నగరంలోని శ్రీ మార్కండేయ పద్మశాలీయ కళ్యాణ మండపంలో స్థానిక మాస్టర్ సీవీవీ యోగా ప్రభా సెంటర్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే మైత్రీ లైఫ్ డే గురు పూజోత్సవం, బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి జయంతి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. పోతరాజు మాట్లాడుతూ యోగా మార్గంలో పయనిస్తూ యోగా జీవితాన్ని మలుచుకుంటే శరీరంలో లోపాలు తొలగి జీవితం ఆనందమయం అవుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన మాస్టర్ సీవీవీ యోగా ప్రతినిధులు కె.సాంబశివరావు, పి.రోహిణి, కె.సుబ్బారావు, డి.హనుమంతరావు, పి.రమేష్, జి.ఆంజనేయులు, డి.వీరప్రసాద్, జి.లక్ష్మీ కాంతారావు, కె.నాగ వసంతకుమార్, ఎ.వాసుదేవ మహేశ్వర రావు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ తాళ్ల భాగ్యలక్ష్మి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ పారదర్శక పాలన అందించాలని కోరారు. మండలంలో ప్రధానంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి జల్‌జీవన్ మిషన్ ద్వారా మంజూరైన నిధులతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. బండారుపల్లి సర్పంచి ముప్పాళ్ల మనోహర్ మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తమ గ్రామంలో అందుబాటులో ఉండటం లేదని, ఒకవేళ ఉన్నా పనిచేయడం లేదని ఆరోపించారు. వివిధ విభాగాల ప్రగతి నివేదికలను అధికారులు చదివి వినిపించగా అంశాల వారీగా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు గుడిమెట్ల జ్యోతి, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, ఎంపీడీఓ అత్తోట దీప్తి, డెప్యూటీ తహసీల్దార్ కె.ప్రసాద్ పాల్గొన్నారు.

## అమృత్- 2లో నగరానికి రూ.66 కోట్లు

మంగళగిరి: అమృత్- 2 పథకంలో నగరానికి రూ.66 కోట్లు మంజూరయ్యాయి. తాగునీటి కల్పనకు రూ.52 కోట్లు, కార్పొరేషన్ పరిధిలోని మొత్తం చెరువుల పునరుద్ధరణకు రూ.14.20 కోట్లు కేటాయించారు. నగరంలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణ పుష్కరిణి (పెద కోనేరు) పునరుద్ధరణకు రూ.2.20 కోట్లు, నూతక్కి చెరువుకు రూ.2.70 కోట్లు, పెనుమాక చెరువుకు రూ.1.60 కోట్లు, చినకాకాని చెరువుకు రూ.1.10 కోట్లు, నవులూరు చెరువుకు రూ.2.10 కోట్లు, నిడమర్రు చెరువుకు రూ.2.50 కోట్లు, కాజ చెరువుకు రూ.2 కోట్ల నిధులు కేటాయించారు. సిటీస్ ప్రాజెక్ట్ కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నియోజకవర్గానికి రూ.20 కోట్లు నిధులు కేటాయించగా తొలి విడుతగా రూ.8 కోట్లు విడుదలయ్యాయి. బేతపూడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి రూ.2.70 కోట్లు, కృష్ణాయపాలెం అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి రూ.2.90 కోట్లు, నవులూరులో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి రూ.1.20 కోట్లు, కురగల్లులో హెల్త్ సెంటర్ నిర్మాణానికి రూ.1.02 కోట్లు నిధులు విడుదల కాగా ఇప్పటికే టెండర్లు ఖరారు చేయడం జరిగింది. మరో వారం రోజుల్లో సీఆర్‌డీఏ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించబోతున్నట్లు సీఆర్‌డీఏ స్పెషల్ ఆఫీసర్, డీసీడీఓ శ్రీనివాసరావు వెల్లడించారు.

## కేఎల్‌యూ విద్యార్థుల స్వచ్ఛభారత్

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు శనివారం చిర్రావూరులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌ఎస్ఎస్ ఇన్‌చార్జి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ విభాగానికి చెందిన విద్యార్థులు పారిశుధ్య పనులను నిర్వహించారని తెలిపారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు కథోలిక చర్చి ఆవరణలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కథోలిక విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ డాక్టర్ చాట్ల మరియదాసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నా మాతృమూర్తి అర్లమ్మ జ్ఞాపకార్థం చదలవాడ కృష్ణయ్య మెమోరియల్ హాస్పిటల్, తెనాలి డాక్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆర్‌సీఎం చర్చి ఆవరణలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు.